జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట



ఆదివారం, మార్చి 8, 2026 | పేజీలు: 9


## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం

# బలపడుతుంది

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఘన వేడుకలు



**మహబూబ్‌నగర్, మార్చి 8 ( ప్రజాజ్యోతి బ్యూరో )**

మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహబూబ్‌నగర్ ఎంపీ అరుణ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబం, ఉద్యోగ బాధ్యతల కారణంగా చాలామంది మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం



## కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ

# ఏర్పాటు చేయాలి

- వనపర్తిలో బీసీ సర్పంచ్‌ల సన్మాన మహాసభ
- బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని ఆర్. కృష్ణయ్య పిలుపు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):** బీసీల విద్య, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడానికి కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బీసీ సర్పంచ్ సన్మాన మహాసభలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం కొనసాగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా

## మంత్రి ఇలాఖాలో మత్స్య సంపద

# దోపిడీ..

- ఆంధ్ర జాలర్ల వలలో తెలంగాణ చేపలు
- నిషేధిత అలివి వలలతో మత్స్య సంపద కొల్లగొట్టింపు
- చిన్నంబావి దళారుల సహాయంతో ఆంధ్ర జాలర్ల అక్రమ వేట



చిన్నంబావి, మార్చి 7 (ప్రజాజ్యోతి) చిన్నంబావి: వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నిషేధిత అలివి వలలతో చేపల వేట కొనసాగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గడ్డబస్వాపూర్, బెక్కెం, గూడెం, పెద్ద మారూర్, చిన్న మారూర్, వెల్లటూరు, అయ్యవారిపల్లి, కాలూర్, చెల్లెపాడు గ్రామాల శివార్లలో పదుల సంఖ్యలో నిషేధిత అలివి వలలతో వేట కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మండలంలోని కొంతమంది దళారులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జాలర్లను తీసుకొచ్చి కమిషన్ల కోసం నిషేధిత వలలతో చేపల వేట చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వలలతో కేజీకి తగ్గ చేపలే కాకుండా చిన్న చేపలు, గుడ్డు చేప పిల్లలను సైతం పట్టేస్తూ మత్స్య సంపదను దోచుకుంటున్నారని స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచేందుకు ప్రభుత్వం చెరువులు, కుంటలు, నదుల్లో కోట్ల రూపాయలతో చేప పిల్లలను వదిలి పెంపకం చేపడుతున్నప్పటికీ నిషేధిత వలలతో చిన్న చేపలను పట్టేయడం

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బలపడుతుంది

చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మరియు వృత్తి జీవితాన్ని సమతుల్యంగా నిర్వహించగలరని అన్నారు. అందువల్ల మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధి నుంచి రక్షణ కల్పించేందుకు 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు కేంద్ర ప్రభుత్వం ఉచిత హెచ్‌పీవీ టీకాను అందిస్తున్నదని తెలిపారు. ఈ టీకాపై మహిళలు, మీడియా విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్థానికంగా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా రుణాలు అందుతున్నాయని తెలిపారు. దేశంలో మూడు కోట్ల మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, న్యాయమూర్తి, సంక్షేమాధికారి వంటి కీలక పదవుల్లో మహిళలు ఉన్నారని, తాను కూడా మహిళా ఎంపీగా సేవలందిస్తున్నానని తెలిపారు. మహిళలు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలను గుర్తించి తమ తమ రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలు ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. మహిళల్లో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని, పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

మహబూబ్‌నగర్ మేయర్ జి. మమత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్‌పీవీ టీకాను తీసుకొని గర్భాశయ క్యాన్సర్‌ను నివారించుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సృష్టికి మూలమని, వారు తలచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఈ సందర్భంగా కళాజాత బృందం పాటలు పాడగా, చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. మహిళలు క్యాట్‌వాక్, క్విజ్ పోటీలు, బెలూన్ గేమ్స్ వంటి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలను సన్మానించారు.

కార్యక్రమంలో ఎంపీ అరుణ, జిల్లా కలెక్టర్ కలిసి హెచ్‌పీవీ టీకా కార్యక్రమానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి జరీనా, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, డి.ఎం.హెచ్.ఓ డా. కృష్ణ, డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి సునీత, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిణి మంజుల తదితర అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి



ఢిల్లీలో పార్లమెంట్ వద్ద 102 సార్లు ధర్నాలు నిర్వహించామని, 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి సమస్యలను వివరించామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా అందులో మూడు డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించారని చెప్పారు. జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించడం, కేంద్ర ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణకు అంగీకరించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఇంకా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి డిమాండ్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. సభలో పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టడం, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 40 శాతానికి పెంచడం వంటి పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమం అనంతరం సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాయుడు, జిల్లా అధ్యక్షులు అరవింద్ స్వామీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ధార సింగ్, రమేష్, జహంగీర్ పాషా, రఘునందన్ చారి, సతీష్, గోపి, , బీసీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

### మంత్రి ఇలాఖాలో మత్స్య సంపద దోపిడీ..



నిషేధిత వలలతో చిన్న చేపలను పట్టేయడం వల్ల మత్స్య సంపద నాశనమవుతోందని వారు పేర్కొన్నారు. కొంతమంది.స్థానికేతరులు అధికార పార్టీ నేతల అండతో ఈ అక్రమ వేట కొనసాగిస్తున్నారని, సంబంధిత మత్స్యశాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులకు ముడుపులు ఇచ్చి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పట్టపగలు చేప పిల్లలను పట్టి ఎండబెట్టి రాశులుగా పోసి వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి నిషేధిత అలివి వలలతో చేపల వేటను అరికట్టాలని స్థానిక మత్స్యకారులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### పిహెచ్ సి పరిశుభ్రతపై వైద్యులపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆగ్రహం



నాగర్ కర్నూల్ మార్చి 7( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
శనివారం తెల్కపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు.

ఆరోగ్య కేంద్రంలో ఉన్న అపరిశుభ్రతను గమనించిన జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో తొలి థీమ్‌గా చేపట్టాల్సిన పరిశుభ్రత కార్యక్రమాలు ఎందుకు నిర్వహించలేదని వైద్యులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు.ఒక రోజు ముందుగానే పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ అమలు చేయకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులు ఉదాసీనంగా ఉండొద్దని, 99 రోజుల తర్వాత పనిచేసిన వారికి ప్రశంసలు ఉంటాయని, పనిచేయని వారికి చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పరిశుభ్రత కీలకమని పేర్కొన్నారు.అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను సందర్శించి వాటి పనితీరుపై సంబంధిత వైద్య, ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. సాయంత్రం మరోసారి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తానని, అప్పటివరకు పరిశుభ్రత కార్యక్రమాలను పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు





# మహిళ విద్యార్థులకు చదువు మాత్రమే కాదు చట్టపరమైన జ్ఞానం అవసరం

## చట్టపరమైన హక్కులపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్వాల జిల్లా జడ్జి పూజిత



**గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 07:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రియదర్శిని గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో శనివారం ఉమెన్స్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా మహిళా పరిరక్షణ చట్టాలు అనే అంశంపైన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల జిల్లా జడ్జి ఎన్.వి.హెచ్.పుజిత, రాజేందర్,లక్ష్మణస్వామి హాజరై విద్యార్థినులకు మహిళల హక్కులు ప్రభుత్వం చట్టాలు అమలు పరుస్తుంది “”ముఖ్యంగా విద్యార్థులు తెలుసుకోవాల్సిన అటువంటి చట్టాలు

1,గృహ హింస నుండి రక్షణ
భర్త లేదా కుటుంబ సభ్యులు హింస చేస్తే చట్టం మహిళను రక్షిస్తుంది.

2,ఉద్యోగ స్థలంలో
వేధింపులు లేదా అన్యాయం జరిగితే ఫిర్యాదు చేయడానికి హక్కు ఉంది.

3,మాతృత్వ హక్కులు
గర్భధారణ సమయంలో మహిళలకు ప్రత్యేక రక్షణ,సెలవులు, సౌకర్యాలు ఉండాలి వివక్ష ఉండకూడదు.

4,విద్య హక్కు
ప్రతి మహిళకు చదువుకునే హక్కు ఉంది ఎవరు కూడా చదువును ఆపలేరు.

5,ఆస్తి హక్కు
తండ్రి ఆస్తిలో కుమార్తెలకూ సమాన హక్కు ఉంటుంది.

6,వివాహం మరియు విడాకుల హక్కు
మహిళకు తన ఇష్టంతో పెళ్లి చేసుకునే హక్కు ఉంది అవసరమైతే చట్టపరంగా విడాకులు తీసుకునే హక్కు కూడా ఉంటుంది.

7,గృహ హింస నుండి రక్షణ
భర్త లేదా కుటుంబ సభ్యులు హింస చేస్తే చట్టం మహిళను రక్షిస్తుంది.

ఈ విధంగా ప్రతిదీ చట్టాలు మహిళలకు ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు చదువుతోపాటు చట్టాలను తెలుసుకొని ముందుకు కొనసాగాలని విద్యార్థులకు తెలిపారు. కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం. మీనాక్షి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మహిళలు ప్రతి చట్టాలపై అవగాహన కలిగి జ్ఞానముతో చట్టాలను ఎదుర్కోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ మహిళ సాధికారత విభాగం కన్వీనర్ ఎం. సమంత,కాలేజ్ అధ్యాపకులు విద్యార్థు లు తదితరులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

# విద్యార్థుల సేవ భావంతో ఎన్.ఎస్.ఎస్ క్యాంపులు






**గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 07:**
గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక వేసవికాలపు శిబిరం శనివారం వెంకంపేట గ్రామంలో ప్రారంభచారు. ఈ కార్యక్రమానికి వెంకంపేట గ్రామ కౌన్సిలర్ ఎం.చిన్న రాములు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.

రాములు మాట్లాడుతూ, విద్యార్థులు సమాజ సేవలో ముందుండి పనిచేయాలని గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు.గ్రామంలో పరిశుభ్రత,అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి మార్పులు తీసుకురావచ్చని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.మీనాక్షి మాట్లాడుతూ, ఎన్ ఎస్.ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవా భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక వేసవికాలపు శిభిరాలు మార్చి7 నుండి మార్చి 13 వరకు వెంకంపేట గ్రామంలో కొనసాగుతుంది అని,గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు అవగాహన కసామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ బి.జగన్ మోహన్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వెంకంపేట పాఠశాల హెడ్ మాస్టర్ రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 07:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో
భాగంగా అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావుఅధికారులతో కలసి గ్రామాలలో పరిశుభ్రత పనులు గ్రామాల్లో పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు.శనివారం అలంపూర్ మండలం కాశపురం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని అధికారులు, సిబ్బంది గ్రామస్థులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్ఛమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు. గ్రామాలలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా క్రమబద్ధంగా నిర్వహించడం ద్వారా స్వచ్ఛమైన గ్రామ వాతావరణాన్ని కొనసాగించాలని గ్రామస్థులకు తెలియజేశారు.అదేవిధంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అన్నారు.గ్రామ పంచాయతీ,అంగన్వాడి కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల ఎంపీడీఓ పద్మావతి,స్థానిక అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు,అంగన్‌వాడి సిబ్బంది,ఉపాధ్యాయులు,మహిళా సంఘాల సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధి చికిత్స అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జేజే పాల్



కొల్లాపూర్ మార్చి 7 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండల్ కుడికిల్ల గ్రామంలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ పశుగణాల సంఘం ఆధ్వర్యంలో పశువులలో గర్భకోష వ్యాధి నివారణ చికిత్స శిబిరం ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ జూపల్లి రఘుపతి రావు, పశువైద్యాధికారి డాక్టర్ జి జె పాల్. గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించి వేసవికాలంలో జాగ్రత్తలు పశువులకు రోగ నివారణ మార్గాలు చికిత్స మందులు పంపిణి చేశారు, రైతులకు పశుగ్రాసాల గురించి లింగ నిర్ధారిత వీర్యం గురించి తెలియజేశారు దూడలలో సరైన సమయంలో నటల నివారణ మందులు సరైన సమయంలో వేయిస్తే ఆర్థికంగా రైతులు లాభ పడతారనిడాక్టర్ జేజే పాల్ పశువుల యజమానికి తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ జిజే పాల్ గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాసులు గోపాలమిత్రులు శివరాములు గోపాల్ రెడ్డి కదిరి భాష నరసింహ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 07: గద్వాల స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వం డిగ్రీ కళాశాల నందు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాధిక అధ్యక్షతన కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల పట్టణ మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మున్సిపల్ చైర్మన్ సరస్వతి చిత్రపటానికి మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ ఏడాది అంతర్జాతీయ మహిళాదినోత్సవం-2026 ప్రధాన థీమ్ మహిళా సాధికారతనాయకత్వంపై దృష్టిని సారిస్తూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమాజంలో సానుకూల మార్పులు తీసుకుని రావడానికి ఈసారి గివ్ టు గేయిన్ ఒకరికి ఒకరు సహాయం చేస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందని సమాజంలో పురోగతి సాధ్యమవుతుందని, మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎదురయ్యే ఇబ్బందులను గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ..మహిళలుసామాజిక ఆర్థిక,సాంస్కృతిక రాజకీయ విజయాలను గుర్తించడంపై దృష్టి సారించాలని మహిళల విజయాన్ని గౌరవించడానికి గుర్తించడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటున్నాము అనే అంశంపైన సమగ్రమంగ విద్యార్థులకు తెలియజేశారు.గద్వాల పట్టణ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, మహిళ సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించే రోజు మహిళా సాధికారతను చాటడం మహిళల హక్కులను గురించి అవగాహన కల్పించడం అన్ని రంగాలలో మహిళలు విజయం సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉపన్యాస వ్యాసరచన పోటీ, పాటల పోటీ,స్కిప్పింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు గద్వాల పట్టణ మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.కళాశాలలో ఉన్న మహిళ అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి పట్టణ కౌన్సిలర్ వెంకటేశ్వరమ్మ, బంగి ప్రియాంక, చంద్రశేఖర్,డాక్టర్ కే సత్యన్న,డాక్టర్ సత్తెమ్మ, వినోద,సునీత,రమాదేవి, నవిత తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యతోనే మహిళాభ్యున్నతి






**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 07 (ప్రజా జ్యోతి)**
విద్యతోనే మహిళాభ్యున్నతి, మహిళా సాధికారిత సాధ్యమని, మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి సూచించారు. సరైన అవకాశాలు కల్పిస్తే అతివలు సమర్థవంతంగా అనుకున్నది సాధిస్తారన్నారు. సమాజంలో మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు,అవకాశాలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రత కోసం,ఉపాధి అవకాశాల కోసం ఓఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబంలో మగ పిల్లలు ఎక్కువ.. ఆడపిల్లలు తక్కువ అనే భేద భావం పోవాలని, మగ, ఆడ పిల్లలను సమాన దృష్టితోనే చూడాలని సూచించారు. మహిళలు ప్రధానంగా మూడింటిపై నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. మహిళలు తమకు ఉన్న హక్కులపై, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వీటితో పాటు విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏ తల్లిదండ్రులైన తమ పిల్లలకు ఇచ్చే గొప్ప వరం చదువే అని ఆయన స్పష్టం చేశారు. వేదికపై ఉన్న మహిళలు కూడా వాళ్ళ తల్లిదండ్రుల సహకారం ప్రోత్సాహంతోనే ఒక ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. చిన్న స్థాయి నుంచి దేశ స్థాయి కి ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ మాట్లాడుతూ.. పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని అన్నారు. ఆర్థిక,రాజకీయ రంగాలలోనే కాకుండా ఎంచుకున్న ప్రతీ రంగంలో ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. మక్తల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ వాకిటి మానస మాట్లాడుతూ.. సృష్టికి మూలం స్త్రీ అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా గెలిచిన తనకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చైర్ పర్సన్ అవకాశం ఇస్తే అంత పెద్ద బాధ్యత నేను మోయగలనా అని మంత్రితో విన్నవించాననీ.. కానీ మంత్రి మాత్రం పురిటి నొప్పులనే తట్టుకున్న తల్లులకు ఇదేం పెద్ద బరువు కాదని హితవు చెప్పి తనను చైర్ పర్సన్ చేశారని ఈ సందర్భంగా వాకిటి మానస చెప్పారు. నిజానికి చెల్లిగా,తల్లిగా, భార్యగా, కోడలిగా ఎన్నో బాధ్యతలను నిర్వర్తించే మహిళలు ఏ రంగంలో నైనా రాణిస్తారని నమ్మకం తనకు వచ్చిందని ఆమె అభిప్రాయ పడ్డారు. అయితే ప్రస్తుత సమాజంలో భర్త, పిల్లలు అని కాకుండా ఉమ్మడి కుటుంబానికి మహిళలు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డిని, డిఆర్డిఓ మొగులప్ప, ఆర్టీవో మేఘా గాంధీని డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్ ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేసిన ఐసిడిఎస్ నారాయణపేట, మక్తల్ ప్రాజెక్టుల పరిధిలోని సిడిపిఓలు, ఏ సిడిపివోలు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు, సిబ్బంది,కేస్ టేకర్లు, పోలీసులను శాలువా, మెమెంటో తో సన్మానించారు. వీరితో పాటు నారాయణపేట, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను, వార్డు కౌన్సిలర్లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల, మహిళా కౌన్సిలర్లు కందన్ పల్లి సత్యమ్మ, జయశ్రీ, భాగ్యవతి, అరుణ,బండి రాజేశ్వరి, కల్పన రఘురామయ్య, శ్వేతా వెంకటేష్, డీడబ్ల్యూఓ కార్యాలయ ఉద్యోగులు సాయి, నర్సిములు, శైలజ, కరిష్మా, భారతి, సఖి సెంటర్ నిర్వాహకురాలు క్రాంతి రేఖ, అంగన్ వాడీ టీచర్లు, పట్టణ మహిళా సంఘాల సభ్యులు, సెర్ఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యం

## -జిల్లా విధ్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ : మార్చ్ 07ప్రజా జ్యోతి

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్య మని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. మార్చి 8న, జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాకార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం బిజినపల్లి మండల కేంద్రంలో విద్యా రంగంలో విశేషమైన సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విధ్యాధికారి ఏ.రమేష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో అమూల్యమని,ముఖ్యంగా విద్యా రంగంలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారన్నారు.అనంతరం పాఠశాలల్లో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు,పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు,క్రమశిక్షణ,సామాజిక బాధ్యతను నేర్పించడంలో మహిళా ఉపాధ్యాయులు ముందుంటారన్నారు.మహిళలు విద్యా రంగంలో మరింత ముందుకు రావాలని,వారి సేవలు సమాజానికి మార్గదర్శకం అవుతాయన్నారు.
మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనుభవాలను పంచుకుంటూ విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ



రఘునాథ్ శర్మ,తపస్ జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, టి.పి.ఆర్.టి.యు అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి,శ్రీధర్ శర్మ,మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల నాయకులున్నారు.



# సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వడ్డేపల్లి మున్సిపాలిటీలో





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 07:**
తెలంగాణ ప్రభుత్వం 99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రకారంగా 06-03-2026 12-6-2026 వరకు రోజువారి వివిధ రోజువారి సంక్షేమ కార్యక్రమాల భాగంగా వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజయ్య అధ్వర్యంలో నిర్వహించిన పరిసరాల పరిశుభ్రతలో భాగంగా రెండవ రోజు శనివారం మున్సిపల్ పరిధిలోని గల కే.జీ.బీ.వీ పాఠశాల ఆవరణ పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగినది.ఇందులో పాఠశాల విధ్యార్థులు, కార్యాలయ సిబ్బందిని శుభ్రత కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరిగినది.చెత్త,వ్యర్థాలు,రహదారి పక్కల పొదలు తొలగించడం కార్యాలయాల శుభ్రపరిచే కార్యక్రమం స్క్రాప్ సేకరణ పనికిరాని వాహనాలు ఫర్నిచర్ గుర్తించడం. మున్సిపాలిటీలలో రికార్డు గది ఏర్పాటు చేయుటకు చర్యలు.ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించుట.మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజయ్య అధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించి వారిని ప్రోత్సహించడం జరిగినది.పై తెలిపిన విధంగా 99 డేస్ ప్లాన్ లో భాగంగా వివిధ కార్యక్రమములను మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది,కే.జీ.వీ.బీ పాఠశాల యాజమాన్యం,ఎస్ హెచ్ జి మెంబర్స్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## చేయిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 07 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా కేంద్రం లో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు నారాయణపేట పట్టణంలోని మార్కండేయ మఠం (సుభాష్ రోడ్ ) చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల్లో నారాయణపేటజిల్లా కౌన్సిలర్ అరుణ మనోహర్ గౌడ్, బండి రాజేశ్వరి, కౌన్సిలర్ డాక్టర్ గీతా విశ్వనాథ్ ,చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పరిగి ఈశ్వరమ్మ ,సి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు సాయికుమారి ,కౌన్సిలర్ మహేష్ , కౌన్సిలర్ భరత్ , ఆర్ పి లను ఆశా వర్కర్లు ను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కటింగ్ మరియు విందు నిర్వహించడం జరిగింది చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి మాధవ్ ఉపాధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్ చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు మొహమ్మద్ సోఫి . మాజీ కౌన్సిలర్ రమేష్ శివ వెంకటేష్ గౌడ్ బసవరాజ్ గౌడ్ పాల్గొన్నారు.



# వనపర్తి పట్టణ సమస్యలు పరిష్కరించాలి

**- రోడ్డు వెడల్పు, కార్మికుల బాకీలు తీర్చాలి**

**- పట్టణ అభివృద్ధిపై చైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక**

వనపర్తి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):
పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఆ పనుల వల్ల నష్టపోయిన వారికి తగిన పరిహారం అందించాలని అఖిల పక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కోరారు. వనపర్తి పట్టణంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పట్టణ పుర చైర్మన్‌ను అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు శనివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు పట్టణ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఆ పనుల వల్ల నష్టపోయిన వారికి తగిన పరిహారం అందించాలని కోరారు. అలాగే మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బాకీలను వెంటనే చెల్లించి వారి సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. మెయిన్ రోడ్డులో ఆక్రమణలు చేసి రహదారిని ఇబ్బందులకు గురి చేస్తున్న పెద్దలకు నోటీసులు జారీ చేసి రోడ్డును రక్షించాలని సూచించారు. పార్కింగ్ సౌకర్యం లేకుండా



నడుస్తున్న మాల్స్‌పై చర్యలు తీసుకొని, అవసరమైతే వాటిని రద్దు చేసి అపరాధ రుసుము విధించాలని కోరారు. టౌన్ హాల్, సమీకృత మార్కెట్ భవనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వనపర్తి ప్రజలకు సేవ చేయాలని, అవినీతి, మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా పాలన సాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కొత్తగోళ్ల శంకర్, దయానంద్ ముదిరాజ్, చంద్రశేఖర్, రామస్వామి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):**
మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి మున్సిపాలిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ మహిళా కార్మికులను శాలువాలతో సన్మానించారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణం
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే దస్త్రంపై తొలి సంతకం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.
ఆర్థిక స్వావలంబనకు పథకాలుపాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి మహిళలకే చైర్‌పర్సన్ బాధ్యతలు అప్పగించారని చెప్పారు. విద్యార్థుల యూనిఫామ్‌ల కుట్టు పనులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు.

వడ్డీ లేని రుణాలు -- వ్యాపార అవకాశాలు
మహిళలకు ఎలాంటి తనఖా లేకుండా రూ.20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని, ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళలను భాగస్వామ్యంగా చేసి నెలకు సుమారు రూ.70 వేల ఆదాయం వచ్చేలా ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు.
మహిళల పేరుతో సంక్షేమ పథకాలు
ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మహిళల పేరుతో మంజూరు చేస్తున్నామని, రూ.10 లక్షల బీమా సౌకర్యం కూడా కల్పించామని పేర్కొన్నారు. మహిళల నిర్వహణలో సోలార్ ప్లాంట్లు, డీజిల్ బంకులు ఏర్పాటు చేసే చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష నేల ఆరోగ్యానికి రక్ష

**ఏ ఈ ఓ రేణుకా**

వంగూర్ మార్చి 7 (ప్రజా జ్యోతి) నారకమల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని ఉమ్మాపూర్ రైతు వేదిక నందు శనివారం ఏ ఈ ఓ రేణుక భూసార పరీక్ష గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితి లో ఎరువుల వాడకం ఎక్కువ అవడం వలన నేల ఆరోగ్యం దెబ్బ తింటుంది ఫలితంగా నేల ఆరోగ్యం క్షీణించి పంట నాణ్యత మరియు దిగుబడి కూడా తగ్గుతుంది. కాబట్టి రైతులు తప్పకుండా భూసారా పరీక్ష చేయించుకోవాలి. భూసార పరీక్ష చేయించుకొని మన నీళ్ల యొక్క ఆరోగ్యం మరియు పోషక విలువల గురించి తెలుసుకోవాలి దాని ఆధారంగా మోతాదును బట్టి ఎరువులు వేసుకోవడం వలన ఎరువులపై అనవసరమైన ఖర్చు తగ్గించడం మరియు వేసిన ఎరువుకి తగిన ఫలితం పొందడం జరుగుతుంది.
మట్టి నమూనా కోసం పంట తీసివేసన తరువాత కాలి నేల లో తీయాలి. నేల పై మట్టి పక్కకి తీసి 15 ఎఎ లోతు ఎ ఆకారం గుంత తీసి 2-3 ఎఎ మందం మట్టి తీసుకోవాలి ఇలా పొలం లో 8-10 చోట్ల మట్టి సేకరించి మొత్తం మట్టి నీ బాగా మిశ్రమం చేసుకోవాలి. ఈ మట్టిని 4 భాగాలుగా విభజించి ఎదురు ఎదురు భాగాలు తీసుకొని,ఆ మట్టి 5ని మళ్ళీ 4 భాగాలుగా చేసుకొని ఇంకో వైపు ఎదురు ఎదురు భాగాలు మట్టి తీసుకోవాలి ఇలా మట్టి సుమారుగా 1/2 ఎస్త్ర వచ్చేవరకు తీసుకోవాలి. ఇలా తీసుకున్న మట్టిని సంచిలో వేసి దాని 5పై రైతు వివరాలు పంట వివరాలు రాసి పరీక్ష కి పంపించాలి.
రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వారు మనకు మినీ భూసార పరీక్ష కిట్ ఇవ్వడం జరిగిందీ. ఈ కిట్ ఉపయోగించి భూసార పరీక్ష చేయబడును. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ ఈ ఓ తెలియజేశారు.



# మల్లేశ్వరం సిద్దేశ్వరం తీగల బ్రిడ్జి నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు



**కొల్లాపూర్ మార్చి 7 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం పరిధిలో ఉన్న మల్లేశ్వరం సిద్దేశ్వరం తీగల వంతెన బ్రిడ్జి నిర్మాణం మరమ్మతులకు అటవీశాఖ అనుమతులు,రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ నిర్వహిస్తున్న 167 వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మల్లేశ్వరం సిద్దేశ్వరం దగ్గర తీగల బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 1000 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయం తెలిసినప్పటికీ ఇటీవల కృష్ణా నది పై ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ ఐకాన్ బ్రిడ్జి తీగల బెడ్జి నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు అవసరం ఉన్నప్పటికీ ఇటీవల కేంద్రం ప్రభుత్వం అటవీశాఖ అధికారులతో పాటు రాష్ట్రంలోని అడవి శాఖ అధికారులు తీగల బిడ్డ నిర్మాణానికి సంబంధించిన 64 ఎకరాల అటవీ భూములను సేకరిస్తూ ఈ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అటవీ శాఖ పూర్తిస్థాయిలో అనుమతులు మంజూరు, తీగల బ్రిడ్జి నిర్మాణానికి లైన్ క్లియర్ అయినట్లే కేంద్రం ప్రభుత్వము నుండి అనుమతులు రావడంతో కొల్లాపూర్ ప్రాంత ప్రజల్లో చిరకాల వాంఛ కల నెరవేరబోతుంది. ఈ పనులు అతి తొందరలోనే చేపట్టి రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు రాకపోకలు కొనసాగించే విధంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే విధంగా శరవేగంగా అడుగులు ముందుకేస్తున్నట్లు కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉన్న సమాచారం.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- సిబి ఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ**

**- పట్టణంలో నూతన లేడీస్ కార్నర్ షోరూం ప్రారంభం**




**నాగర్ కర్నూల్ మార్చ్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో మారుతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన తేజస్వి లేడీస్ కార్నర్ షాప్ ను శనివారం సిబి ఎం ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సాధికారితకు కట్టుబడి ఉందని మహిళల అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో నేడు రాణిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. అంతకుముందు డాక్టర్ అనురాధ కు లేడీస్ కార్నర్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు



# మహిళల సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శనీయం



- సి బి ఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ
- ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు

అచ్చంపేట మార్చి 7( ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల సాధికారతకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా మారిందని సి బి ఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ మేడం స్పష్టం చేశారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలో రక్షిత మహిళా సొసైటీ వారి ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ధర్మపత్ని డాక్టర్ అనురాధ మేడం రక్షిత మహిళా సొసైటీ ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా మహిళా క్యాంటీన్లు మహిళలకు పెట్రోల్ బంకులు మహిళలకు ఆర్టీసీలో బస్సులు ఇచ్చి ప్రోత్సహించడం జరిగిందన్నారు. అదేవిధంగా



మహిళా సాధికారతకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపకల్పన చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా మారిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మహిళలకు కోటీశ్వరులు చేయడమే సంకల్పంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మహిళల భద్రతకు సామాజిక భద్రతగా ప్రతి ఒక్కరు భావించాలని ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి గౌరవించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. పలు సంక్షేమ పథకాల్లో మహిళల పేరుతోనే అందిస్తున్నామని రేషన్ కార్డులనుంచి మొదలు ఇందిరమ్మ మొదలుఇళ్ల వరకు మహిళల పేరుతో సంక్షేమ ఫలాలు ఇంటి ఆడపడుచుకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మహిళల సాధికారతకే కట్టుబడి రాబోయే కాలంలో మహిళల కొరకు, మరెన్నో సంక్షేమ పథకాలు రూపకల్పన చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళు న్నారని సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహివిజయళా దినోత్సవ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు విజయమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జనరల్ ఆస్పత్రిలో ఘనంగా మహిళా దినోత్సవం

## -మహిళా వైద్యులకు,సిబ్బందికి సన్మానం





**నాగర్ కర్నూల్ :మార్చ్ 07ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శనివారం మహిళాదినోత్సవ సందర్భంగా ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ డాక్ట.రవిశంకర్ నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి తోడ్పాటు అవుతుందని మహిళలు అన్ని రంగాలలో ప్రవేశించి ఉన్నతస్థితికి తోడ్పాటు అవుతున్నారన్నారు. సామాజిక రంగ అభివృద్ధి చెందుటకు మహిళా సాధికారకత సాధించడం అవసరం అన్నారు.అనంతరం జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్, శ్రీవాణి ఆసుపత్రిలోని మహిళా నర్సింగ్ అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మంజుల,హెడ్ నర్స్ పద్మ,రాధా,సునీత,స్వేత. ముత్యం,అధికారులు జానకి దేవి,మరియమ్మ,సరస్వతి,పుష్పలత,ఆనంద్.కెశవ్,మల్లేష్,అరుణ్, బీమ్ లాల,కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నంబావి మండలంలోని వార్డు సభ్యుల శిక్షణ ముగింపు

## -ఎంపీఓ రామస్వామి చేతుల మీదుగా సర్టిఫికెట్ల అందజేత

**చిన్నంబావి, మార్చి 7 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది.దగడపల్లి రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి పాల్గొని వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.మొదటి విడతగా మొత్తం 78 మంది వార్డు సభ్యులు శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు పొందారు. ఈ శిక్షణలో గ్రామపంచాయతీ పాలన, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం వంటి అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా పాల్గొనాలని కోరారు.
చిన్నంబావి మండలంలో మొత్తం 156 మంది వార్డు సభ్యులు ఉన్నారు. అందులో మొదటి విడతగా 78 మంది శిక్షణ పొందారు.మిగతా వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణను మార్చి 9 నుంచి 13వ తేదీ వరకు




పెద్దమారూర్ గ్రామపంచాయతీ రైతు వేదికలో నిర్వహించనున్నారు. కొప్పునూరు, అయ్యవారిపల్లి, పెద్దమారూర్, లక్ష్మీపల్లి, చిన్నమారూర్, వెల్లటూరు, కాలూరు, చెల్లెపాడు, చిన్నంబావి గ్రామపంచాయతీల వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొనాలని మండల అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువరైతు మృతి...

మాగనూర్, ప్రజా జ్యోతి (మార్చ్07)
ప్రమాదవశత్తు కరెంట్ షాక్ తో యువరైతు మృతి చెందిన ఘటన మాగనూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం బచ్చి దేవప్ప (30) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు తెలిపారు, శుక్రవారం పొలానికి వెళ్తా అన్ని చెప్పి ఇంటి నుంచి వెళ్లినట్లు భార్య అంజలి తెలిపింది. రాత్రి వేళలో ఇంటికి రాకపోవడంతో చుట్టు పక్కల బంధువులకు, స్నేహితులను అడగగా ఎలాంటి ఆచూకీ లభించలేదు, అనుమానం తో కుటుంబ సభ్యులు శనివారం ఉదయం తన వ్యవసాయ పొలానికి వెళ్లి చూడగా స్టార్టర్ లో మరమ్మతులు చేస్తూ విద్యుత్ షాక్ కు గురై చనిపోయినట్లు తెలిపారు ఈయనకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. పంట పొలాలపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు, మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ అర్జున్ తెలిపారు..



# గిరిజన క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...

**ఈనెల 11న కల్వకుర్తిలో జిల్లాస్థాయిలో క్రీడా ఎంపికలు...**
**జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఫిరంగి**

కల్వకుర్తి మార్చ్ 7( ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ గిరిజన క్రీడా పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఫిరంగి ఒక ప్రకటనలో తెలిపారు. 4 తరగతి పూర్తిచేసి న వారు అర్హులని ఆయన అన్నారు. క్రీడా పాఠశాలలో ఐదవ తరగతి లో చేరేందుకు అర్హత పరీక్ష తోపాటు, శారీరక సామర్థ్య పరీక్షల నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 9 వరకు జిల్లా కేంద్రంలోని గిరిజన అభివృద్ధి కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 2026 ఆగస్టు నాటికి 9 నుండి 11 సంవత్సరాల లోపు ఉన్న గిరిజన విద్యార్థిని విద్యార్థులు అర్హులని అన్నారు. శారీరక సామర్థ్య పరీక్షలో భాగంగా ఎత్తు ,బరువు, స్టాండింగ్ జంపు, సర్జికల్ జంప్ ,మెడిసిన్ బాల్, తో 30 మీటర్ల, ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సీబిలిటీ ,800 మీటర్ల పరుగు పందెం, పోటీలు నిర్వహిస్తారని జిల్లా స్థాయిలో 10 మంది బాలికలు, 10 మంది బాలురను ఎంపిక చేస్తామని ఆయన అన్నారు. ఈనెల 11న కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు 2 లక్షల లోపు ఆదాయం పట్టణ ప్రాంతంలో గల వారికి 1.5లక్షల లోపు ఆదాయం ఉండాలని అన్నారు. ఈ నెల 9 లోగా రూమ్ నెంబర్ 21 ఎఫ్, ఫస్ట్ ఫ్లోర్ ×ఋజ నాగర్ కర్నూల్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు



# జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి: బీఎస్పీ

-కొల్లాపూర్ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు న్యాయం చేయాలి
-నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి
-జీతం ఎరగని సేవకులు జర్నలిస్టులు వారికి అండగా బీఎస్పీ
-బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మునిస్వామి



చిన్నంబావి, మార్చి 07:( ప్రజాజ్యోతి)రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించి, అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మునిస్వామి డిమాండ్ చేశారు. శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి, తదితర మండలాల్లో జర్నలిస్టులకు గతంలో కేటాయించిన ఇండ్ల స్థలాలు, ప్రారంభించిన ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికీ పూర్తికాక నిలిచిపోయాయని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేసే జర్నలిస్టులు జీతం ఎరగని సేవకుల్లాంటి వారని, వారికి ప్రభుత్వం న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.చిన్నంబావిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసి "జర్నలిస్టు కాలనీ" పేరుతో నిర్మాణాలు ప్రారంభించినప్పటికీ అవి పూర్తికాకపోవడంతో పలువురు జర్నలిస్టులు స్వంతంగా లక్షల రూపాయలు ఖర్చు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, వారికి అక్రిడేషన్ కార్డులు త్వరగా జారీ చేయాలని కోరారు. అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో తీసుకున్న 252 జీఓను రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు న్యాయం జరగకపోతే బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ రెవెన్యూ ఫైళ్లు వెంటనే క్లియర్ చేయాలి

## – తహసీల్దార్లకు అదనపు కలెక్టర్ జేఎల్‌బీ హరి ప్రియ ఆదేశాలు



మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సంబంధిత ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్‌బీ హరి ప్రియ తహసీల్దార్లకు ఆదేశించారు. శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, భూభారతి, భూ సర్వేలు, భూ ఆక్రమణలు, అసైన్డ్ భూములు, జాతీయ రహదారి విస్తరణ కోసం భూ స్వాధీనం, ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపు వంటి అంశాలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఏ తహసీల్దారు వద్ద కూడా 60 రోజులకు పైగా ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న పెండింగ్ ఫైళ్లను వచ్చే ఒక వారంలోపు క్లియర్ చేయాలని ఆదేశించారు. అలాగే జాతీయ కుటుంబ లాభ పథకం కింద పరిహారం అందించేందుకు అర్హులైన కుటుంబాల నుంచి ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్లను కోరారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పథకం కింద ప్రతిపాదనలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా బీపీఎల్ కుటుంబంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఒకసారి ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.ఒంటరి మహిళలు, విధవుల పెన్షన్ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన వారికి త్వరగా పెన్షన్లు మంజూరు చేయాలని సూచించారు.ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కింద జరుగుతున్న ఎలక్టోరల్ మ్యాపింగ్, ప్రోజినీ మ్యాపింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం 80 శాతం లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. ఇందుకు సంబంధించి బీఎల్ఓ సూపర్వైజర్లు, బూత్ లెవల్ ఆఫీసర్లతో తరచుగా సమావేశాలు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.
ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ హరి ప్రియను సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు పురుషుల సహకారం కూడా అవసరమని అన్నారు. మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పిస్తే వారు తమ తమ రంగాల్లో ఖచ్చితంగా రాణిస్తారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో నవీన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ సాధించిన బెక్కెం వాసి

-బెక్కెం గ్రామానికి గర్వకారణం – కమలాకర్‌కు డాక్టరేట్

-రైతు కుటుంబం నుంచి డాక్టరేట్ వరకు… కమలాకర్



చిన్నంబావి, మార్చి 7 ట(ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలం బెక్కెం (నేలబిల్లు) గ్రామానికి చెందిన రైతు కుటుంబానికి చెందిన పోతులపల్లి కమలాకర్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం నుంచి డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా పొందారు. రైతు దంపతులు పోతులపల్లి శ్రీరాములు ఈశ్వరమ్మల కుమారుడైన కమలాకర్ ఈ ఘనత సాధించడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.సౌర విద్యుత్ వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచే విధానాలపై ఆయన పరిశోధన చేసి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పరిశోధనను చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) అసోసియేట్ ప్రొఫెసర్ డా. బి. సురేష్ కుమార్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జె. ఉపేందర్ పర్యవేక్షణలో పూర్తి చేశారు.పరిశోధన సమయంలో పర్యవేక్షకుల నుంచి అందిన సాంకేతిక సహకారం, విలువైన సూచనలు తనకు ఎంతో ఉపయోగపడ్డాయని కమలాకర్ తెలిపారు. అలాగే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సుశీల, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మంగు, ప్రొఫెసర్ జి. మల్లేశం, ప్రొఫెసర్ శిరీషతో పాటు విభాగంలోని అధ్యాపకులు, సహ పరిశోధకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రుల ఆశీర్వాదాలు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, ముఖ్యంగా తన అన్నయ్య పోతులపల్లి చంద్రశేఖర్ మార్గదర్శనం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానని కమలాకర్ పేర్కొన్నారు. బెక్కెం (నేలబిల్లు) గ్రామం నుంచి ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా నిలిచిన ఆయనను గ్రామస్తులు అభినందించారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ అందుతాయి.

కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ 10వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన




కల్వకుర్తి మార్చ్ 7 (ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతాయని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు.శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటి పనులను స్థానిక కౌన్సిలర్ షేక్ ఏజాస్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో కలిసి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గడపకు అందేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు రమేష్ నాయక్,రవిగౌడ్,నాయకులు సతీష్,పడకంటి వెంకటేష్, దున్న సురేష్,వార్డు ఆఫీసర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ నియమించండి

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్

కల్వకుర్తి, మార్చ్ 7 (ప్రజా జ్యోతి): రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ గా పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ ని నియమించాలని జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్ కోరారు. పిఎసిఎస్ చైర్మన్ గా, ఎంపీటీసీగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, పిసిసి మెంబర్ గా కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా ఎన్నో సేవలు చేస్తున్నటువంటి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన సేవలను గౌరవిస్తూ కల్లుగీతా కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని అనిల్ గౌడ్ కోరారు.



# మెడికల్ రిప్స్ హక్కుల కోసం పోరాటం అవసరం : గోరటి వెంకన్న

### – మందుల ధరలు తగ్గించాలి... జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయాలి

మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మెడికల్ రిప్రజెంటేటివ్స్ తమ జీవన భృతికోసం పనిచేస్తూనే సామాజిక అంశాలపై కూడా పోరాటం చేస్తున్నారని ఎమ్మెల్సీ, ప్రజావాగ్గేయకారుడు గోరటి వెంకన్న పేర్కొన్నారు. శనివారం తెలంగాణ చౌరస్తాలోని శివం ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర ఆరో మహాసభల ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మందులపై విధిస్తున్న జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారి పై జరుగుతున్న వేధింపులను నిలిపివేయాలని కోరారు. ఫార్మా రంగంలో యాజమాన్యాలు లాభాలకే ప్రాధాన్యం ఇస్తూ సామాజిక బాధ్యతలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభాలే పరమార్థంగా మారాయని, ఫార్మా పరిశ్రమల వల్ల ఏర్పడుతున్న కాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మెడికల్ రిప్స్ తమ హక్కుల కోసం పోరాటాలు చేయడంతో పాటు సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని ఆయన కొనియాడారు. సభలో ఆయన పాటలు పాడి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.ప్రారంభ సభకు ఆహ్వాన సంఘం చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు, కంపెనీలకు మధ్య మెడికల్ రిప్రజెంటేటివ్స్ వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. పెట్టుబడిదారీ విధానాల్లో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.




సభలో ఐఎంఏ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రముఖ వైద్యులు శామ్యూల్ అనిల్, వాట్‌వార్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి భాను కిరణ్, గూండా శ్రీనివాసులు, మనోహర్, ఎఫ్ఎంఆర్ఏ సెక్రటరీ దుర్గాప్రసాద్, చంద్రకుమార్, విద్యాసాగర్, దుర్గేష్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, కార్యదర్శి శోభన్ యాదవ్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, రైతు సంఘం నాయకుడు రాములు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాందాస్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పురోగతికి ఉపాధ్యాయుల వృత్తి బలమైన పునాది



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల పరిధిలోని తూంకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.డిఈఓ గా వాసవి, ఎంఈఓ గా ప్రియాంక, హెచ్‌ఎం గా గౌతమి, తెలుగు, సైన్స్ ఉపాధ్యాయులుగా వెన్నెల, ప్రియాంక, ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా నందకిషోర్, నూతన్, గణిత ఉపాధ్యాయులుగా కైలాష్,వినోద్,పిఈటి లుగా రాకేష్, అఫ్రోజ్ బాధ్యతలు నిర్వహించారు.ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవంతో కూడుకున్నదని సమాజ మార్పుకు ఎంతో దోహదపడుతుందని,బాగా చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించడానికి కృషి చేస్తామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, బాగా చదివి నేడు పోషించిన పాత్రను లక్ష్యంగా ఎంచుకొని దానిని సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు క్రాంతి, మురళీ మాట్లాడుతూ నేడు పోషించిన పాత్ర నిజం కావాలంటే కృషి పట్టుదల అవసరం అని, జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించడానికి కంకణం కట్టుకోవాలని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం కావాలి

### –డీఈవో ఏ.రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ : మార్చ్ 07ప్రజా జ్యోతి**

విద్యార్థులు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా తీసుకోవాలజిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బందితో కలిసి పాఠశాలల గదులు,ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసి చెత్తను తొలగించి పాఠశాలలోని ప్రాంగణాన్ని శుభ్రంగచేసి ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.పాఠశాలల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పితే భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పారిశుధ్య సమస్య ఏర్పడుతుందని అన్నారు.పాఠశాల పరిసరాల్లో ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో



వేయాలని విద్యార్థులకు సూచించారు.గాంధీజీ చెప్పిన పరిశుభ్రత సూత్రాలను ప్రతి విద్యార్థి జీవితంలో పాటించాలని ఆయన తెలిపారు.ఎవరైనా రోడ్డుపై లేదా పాఠశాల ప్రాంగణంలో చెత్త వేస్తే దానిని తీసి సరైన ప్రదేశంలో వేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇవ్వాలన్నారు.అలాగే మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాలకు పాఠశాలలలో సేకరించిన చెత్తను తరలించేలా ప్రతి ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని పాఠశాలలలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల సందర్శన

చిన్నంబావి, మార్చి 7 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, వంటగది నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, అవసరమైన సదుపాయాలు లేకపోతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.పాఠశాల హెడ్‌మాస్టర్ మన్నెంకొండతో పాటు ఉపాధ్యాయులను కలుసుకుని విద్యార్థుల చదువు, పాఠశాలలో ఉన్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర, జ్యోతి, శ్యామలీల, వనిత, గాయత్రి, శిరీష తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా తమ సమస్యలను ఎంపీడీవోకు తెలియజేశారు.



# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో శుభ్రత కార్యక్రమాలు

### – జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల శుభ్రపరచడం

మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ ఉపాధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్న కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రెండవ రోజు షెడ్యూల్ ప్రకారం శనివారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెట్లు, హాస్టళ్లు, బస్ స్టాండ్లు మరియు ఇతర ప్రభుత్వ సంస్థల పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 423 గ్రామ పంచాయతీలు, 16 మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో భాగంగా 837 అంగన్‌వాడీ కేంద్రాలు, 625 ప్రభుత్వ పాఠశాలలు, 28 హాస్టళ్లు, 82 బస్ స్టాండ్లు, 95 ఆరోగ్య ఉపకేంద్రాలు మరియు 148 ఇతర ప్రభుత్వ సంస్థల పరిసరాలను శుభ్రపరిచారు.

గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనాలని అధికారులు సూచించారు.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### – మహబూబ్‌నగర్ బీఈడ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం




**మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ నగరంలోని బీఈడ్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని, అందువల్ల విద్యార్థులు తమ చదువులో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు.
బీఈడ్ కళాశాల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొంటూ, కళాశాలకు కొత్త భవనం నిర్మాణంతో పాటు ఆధునిక సదుపాయాలతో కూడిన లైబ్రరీని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు మెరుగైన విద్యను పొందేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.
ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచే ఈ కళాశాల నుంచి అనేక మంది ఉపాధ్యాయులు తయారై రాష్ట్ర వ్యాప్తంగా సేవలందిస్తున్నారని, ఈ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నేటి విద్యార్థులు కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. త్వరలో డీఎస్సీ నిర్వహణకు అవకాశం ఉందని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ ఎస్. శేఖర్, నాయకులు లీడర్ రఘు, కళాశాల పర్యవేక్షకులు కె. రామకృష్ణరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రం అందుకున్న గడ్డం హరీష్

-పెద్ద మారూర్ యువకుడికి ప్రభుత్వ ఉద్యోగం... గ్రామంలో హర్షం



చిన్నంబావి మార్చి 7 (ప్రజాజ్యోతి) చిన్నంబావి: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్--××× పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన గడ్డం హరీష్ ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడిన ఈ పరీక్షలో విజయం సాధించి మహబూబ్‌నగర్ జిల్లా జోన్--7లో సేవలందించే అవకాశం పొందారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హరీష్ నియామక పత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.హరీష్ సాధించిన విజయంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## మహబూబ్‌నగర్‌లో రంజాన్ సౌభ్రాతృత్వం



మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రంజాన్ మాసం సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలో నిర్వహించిన పలు ఇఫ్తార్ విందుల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులకు హాజరై మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా 49వ డివిజన్‌లో ఉమర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అలాగే మదీనా మజీద్ సమీపంలో మాజీ కౌన్సిలర్ మొయిన్ అలీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ తాహీర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అవీజ్, మాజీ కౌన్సిలర్లు ప్రశాంత్, ఆల్ ఇండియా అంజాద్, ఫర్హాన్, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు. రమజాన్ మాసం సోదరభావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## మహిళా సాధికారతే సమాజ బలం: మాలె శోభరాణి

### – స్త్రీ లేనిదే సమాజం లేదు... అన్ని రంగాల్లో మహిళలే ఆదర్శం



మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి మూలస్తంభమని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర కార్యదర్శి మాలె శోభరాణి అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం నిజమైన పురోగతి సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ, "స్త్రీ లేనిదే సమాజం లేదు. నేడు మహిళలు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు అంతరిక్షం నుంచి భూమండలం వరకు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు" అని తెలిపారు. సమాజంలో మహిళలు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను తొలగించాలంటే వారు అన్ని రకాల నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. వ్యక్తిగతంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా దృఢంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో విజయాలను సాధించగలరని పేర్కొన్నారు. బాలికలు మరియు మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు నాణ్యమైన విద్య ఎంతో కీలకమని శోభరాణి స్పష్టం చేశారు. విద్యతో పాటు ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడు ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి మహిళలకు వస్తుందని తెలిపారు. అలాగే మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడంతో పాటు రాజకీయ రంగంలో కూడా సమాన అవకాశాలు పొందాలని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళలకు అవకాశాలు పెరగాలంటే ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పురుషులు కూడా మహిళలకు సహకరిస్తేనే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు.

## జడ్చర్లలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" పారిశుధ్య కార్యక్రమాలు

### - 12వ వార్డులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహణ

మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల మున్సిపాలిటీలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా రెండో రోజు కార్యక్రమాలను శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత అధికారులతో కలిసి 12వ వార్డును సందర్శించి వివిధ ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. వార్డు పరిధిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి విస్తృతంగా ఊడ్చే కార్యక్రమం చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.
అదేవిధంగా డ్రైనేజీలను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు రోడ్ల పక్కన పెరిగిన పొదలు, పిచ్చి మొక్కలను తొలగించారు. వార్డులో ఉన్న చెత్త కుప్పల పాయింట్లు (జీవీపీలు) తొలగించడంతో పాటు రహదారి రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న నిర్మాణాల కూల్చివేత (సీ ఌ డీ) వ్యర్థాలను కూడా తొలగించారు. ఈ చర్యలతో రహదారుల యాక్సెస్ మెరుగుపడటంతో పాటు ప్రాంతంలో పారిశుధ్యం కూడా మెరుగుపడిందని అధికారులు తెలిపారు. ఈ



## జానంపేటలో ప్రత్యేక వైద్య శిబిరం

### – 496 మందికి వైద్య పరీక్షలు... అవసరమైన వారికి మందులు, చికిత్స

మహబూబ్‌నగర్, మార్చి 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులతో శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరంలో మొత్తం 496 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 378 మందికి అవసరమైన మందులు అందించి చికిత్స చేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్న 118 మందిని తదుపరి చికిత్స కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ
కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణ, ఆర్ఎంఓ జరీనా బాను, పిఓఎంహెచ్ఎన్ శివకాంత్, వైద్యాధికారి షబానా బేగం, స్త్రీ వైద్య నిపుణులు మానస, జనరల్ మెడిసిన్ నిపుణులు భరత్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు వినయ్ శీల్, ఎముకల వైద్య నిపుణులు ఉదయ్ కుమార్, దంత వైద్య నిపుణులు శ్రీకాంత్, కంటి వైద్య నిపుణులు శ్వేత పాల్గొన్నారు. అదేవిధంగా ఎంఆర్వో రాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, జానంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ శిరీషతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు.

